05ATP30_05ATP30.qxd 31-12-2024 AM 12:15 Page 1



# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భహిరంగ సభను జయప్రదం చేయండి

నల్లచెరువు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని మండల భజన బృందాల వారిచే భక్త మార్కండేయ దేవస్థానము నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5వ తారీఖున హైందవ శంఖారావం కు ప్రతి గ్రామం నుండి హిందువులు భారీగా బహిరంగ సభకు తరలి రావాలని హైందవ శంఖారావానికి హిందువులకు అందరూ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం యొక్క పవిత్రతను విషయంలో ఈ మధ్యకాలంలో రాయచోటీ, మదనపల్లి పట్టణాల్లో జరిగిన సంఘటనలపై వాటిపై ఖండిస్తూ వెలువడిన సమాచారం ప్రపంచ వ్యాప్తంగా హిందువులను దిగ్భ్రాంతికి ఆందోళనకు గురిచేసిందని, దేవాలయ నిర్వహణలో హైందవేతరులను నియమించి హిందువుల విశ్వాశాలతో ఆటలాడుతున్నారని, అనేక దేవాలయ అలా నిర్వహణలో కనబడుతుందని, దేవాదాయ ధర్మాదాయశాఖ ద్వారా నిర్వహించబడుచున్న ఆలయాలలో హిందువులకు భక్తిశ్రద్ధలతో సమర్పించి ముడుపులు కానుకలు దేవాలయాలకు అధికారులు పాలక మండల ద్వారా దుర్వినియోగం అవుతున్నాయన్నారు. హిందూ విశ్వశాలపై తీవ్రమైన దాడి అవుతుందని, దేవాలయ నిర్వహణలోనూ ఆస్తుల విషయంలోనూ ప్రభుత్వ వాళ్లు దూరంగా ఉండాలని, గౌరవ న్యాయ స్థానాల్లో స్పష్టమైన తీర్పులు వెల్లడించా యని, హిందూ దేవాలయా లపై దాడులు, దోపిడీలు చేశా రని, అవి అరికట్టాలని, దేవాలయాన్నీ నన్నింత పజా ప్రసాదలకైన సేవలన్నీ అత్యంత భక్తి శ్రద్ధలతో నాణ్యత నిర్వహిఒచేలా చూడాలని, దోషు లను కఠిన ంగా శిక్షించాలని, దేవాలయాలను ట్రస్టు బోర్టులలో రాజకీయ పార్టీలతో ప్రమేయం లేకుండా హిందూ దైవ భక్తులు మాత్రమే ఉండాలని, దేవాలయ పరిసరాలలో దుకాణాలు అన్ని హిందువులకు మాత్రమే కేటాయించాలని, దేవాలయ ఆస్తులు అన్ని వెంటనే స్వాదీనం చేసుకోవాలని, హిందూ సమాజం పై హిందూ ఆలయాలపై కుట్రపూరిత దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం గుర్తించి అత్యంత కఠినంగా శిక్షించాలని, హిందూ దేవాలయ భూముల్లో అక్రమంగా నిర్మించబడ్డ కట్టడాలన్నీ వెంటనే తొలగించాలని, దేవాలయ ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి మరియు సేవలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాలకు వినియోగించ రాదని, హిందువుల మనోభావాలను సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే స్పందిఒచాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ బహిరంగ సభకు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.



గోడపత్రికలు ఆవిష్కరించిన మండల భజన భక్త బృందాలు.

# రైతుల డ్రిప్పు పైపులు దొంగలించిన దుండగులు

నల్లచెరువు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని పాయలవాండ్లపల్లి ఎన్‌హెచ్ 42 సమీపంలో ఉన్న రైతు పఠాన్‌మస్తాన్ ఖాన్ తమ పొలంలో వేసుకున్న బోరు దగ్గర పొలంలో పంట వేసేందుకు డ్రిప్పు కట్టలు బోరు దగ్గర రూమ్‌లో వేసుకుని ఉండగా తమ గ్రామంలో బంధువుల పెళ్లికి శనివారం సాయంత్రం పోయాడని, రెండు రోజులపాటు అక్కడే ఉన్న సందర్భంగా బోరుబావి వద్ద ఉన్న గది తలుపులు పగలగొట్టి గుర్తు తెలియని దుండగులు డ్రిప్పు కట్టలు తీసుకెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కష్టకాలంలో అప్పులుచేసి బోర్లు వేసుకొని కుటుంబాన్ని పోషించుకునేందుకు పంట పెట్టుకొని జీవనం సాగించేందుకు గాను పంట వేసేందుకు డ్రిప్పులన్ని గదిలో ఉంచానని, ఎవరు లేని సమయంలో, రాత్రి సమయంలో వాకిలి పాలగొట్టి డిప్పులన్నీ తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సంవత్సరంలలో మూడు దపాలు పంపు మోటారు, డ్రిప్పులు, స్వింకర్లు దుండగులు మా వద్ద పరికరాలని దొంగలిం చారని, అప్పులు చేసి పంట పెట్టేందుకు గాను పంటకు కావాల్సి న పరికరాలు దొంగలిస్తు న్నారని, వరుసగా దొంగతనాలు దదేవరి ంటిపల్లికి చెందిన మరొక రైతు రఘు నాథ్‌రె డ్డి డ్రిప్పు కట్టలు కూడా తీసుకెళ్లారని, అదే గ్రామానికి చెందిన త్రిలో క్నాథ్‌రెడ్డి కూడా డ్రిప్పు కట్టలు తీసుకెళ్లారని, ఇలా రాత్రి సమయంలలో గుర్తు తెలియని దొం గలు రైతుల బోర్ల దగ్గర దొంగలించే క్రమలో ఉన్నారని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆ దొంగలను పట్టుకునే విధ ంగా రైతులు కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై మక్బూల్‌బాషకు ఫిర్యాదు అందజేశారు.



పరికరాలు గదిని పగలగొట్టిన గుర్తు తెలియని దుండగులు.

# సమస్యలు రాజ్యమేలుతున్నాయి....కాస్త పట్టించుకోండి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 30, ప్రభాతవార్త : మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని అధికారులు, పాలకులు కాస్త పట్టించుకుని సమస్యలు పరిష్కరించాలని " ఓడిసి యువసైన్యం " సభ్యులు సోమవారం పజాసమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ అనంతాచారి, ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్‌కు వినతిపత్రం ఇచ్చారు. కదిరి–హిందూపురం ప్రధాన రహదారిపైకి హోటల్ నిర్వాహకులు, నివాసం ఏర్పరచుకున్న వారు రోడ్డుపైకి మురుగునీరు వేస్తుడడంతో తరచూ రోడ్డుపాడై గుంతలమయం అవుతోందన్నారు. అంతే కాకుండా రహదారిపై వచ్చిపోయే భారీ వాహనాలవల్ల విపరీతమైన దుమ్ము దూళి ఎగసిపడు తోందన్నారు. ఈ కారణంగా ప్రజలు శ్వాసకోస సంబంధిత రోగాలు పడుతున్నారన్నారు. బీసి హస్టల్ సమీప ప్రాంతాల్లో పందులు సంచరిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. చికెన్ షాపుల వారు చికెన్ వ్యర్థాలు రోడ్డుపై వేయడంతో కుక్కల సంతతి పెరిగిపోయిందన్నారు. మెయిన్ రోడ్డు, పాత ఏపిజీబి బ్యాంకు వద్ద గుంపులు గుంపులుగా ఏర్పడి వాహన చోదకుల పై, సమీప ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిపై దాడి చేసి గాయపరుస్తుయన్నాని, అ సుపత్రుల పాలనై సంఘట న లు అనేకం ఉన్నాయన్నారు. వీటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించే సమస్యలను పరిష్క రించా లని పలు సమస్యలతో కూడిన వినతి పత్రం లో వారు పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో ఉపాధ్యాయుడు గౌస్ లామ్, సభ్యులు జాహీర్, హసన్ వలి, హరినాథబాబు, రంగారెడ్డి, జగదీష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యువసైన్యం సభ్యులు

# రైతులకు ఈకెవైసి త్వరగా పూర్తి చేయండి

నంబులపూలకుంట,
డిసెంబర్ 30 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండలంలో 10 సచివాలయాల్లో ఉన్న సిబ్బంది సహకార సంఘా ల్లో ఉన్న రైతులందరికీ ఇకెవైసి చేయించాలని సచివాలయ సిబ్బందికి ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అంజినప్ప తెలియజేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ నంబులపూలకుంట దనియానిచెరువు గ్రామ సచివాల యాన్ని సోమవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్ జ ఎంపిడిఓ సచివాలయంలోని రైతులతో సిబ్బందితో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సహక ఆర సంఘాల్లో నమోదైన వారిని గుర్తించి సచివాలయ సిబ్బంది వెళ్లి రైతులకు ఈకెవైసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 10 గ్రామాల పరిధిలో ఉన్న సచివాలయాల్లో ఉన్న రైతులు 2350 మంది రైతులకు ఇకెవైసి, బయోమెట్రిక్, ఓటిపి ద్వారా వారి వివరాలను సకాలంలో పూర్తి చయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశం చారు. ఈకెవైసి పూర్తి చేసుకున్న రైతులకు ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమలో పంచాయితీ కార్యదర్శి రేఖ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంజినప్ప

# రాగిపంటపై రైతులకు అవగాహన

అమడగూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ రైతు సేవా కేంద్రంలో సోమవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాగిపంటపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనా రాయణ మాట్లాడుతూ ప్రతి రైతు రాగిపంటను సాగు చేయాలని, సాగు చేసిన విత్తనాలను, రాగి, కొర్ర కొనుగోలుకు ప్రభుత్వం ఒక క్వింటాలుకు 4290 మద్దతు ధర కల్పిస్తోందని తెలిపారు. రాగి పంట సాగుచేయడం ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో దిగుబడి సాధించవచ్చన్నారు. రాగిని ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రాగిలో పురుగు, తెగుళ్ల బెడద తక్కువగా వుంటుందన్నారు. రాగిలో ప్రధానంగా కలుపు సమస్య తక్కువగా వుంటుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ, డిఆర్‌సి ఏడిఏ సనావుల్లా, సివిల్ సప్లై ఖాశీం, మండల వ్యవసాయాధికారి వెంకటరమణ, రమేష్‌నాయక్, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



I. రాగిపంటపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# డాక్టరేట్ అవార్డు గ్రహిత డా.చెరుకూరి గంగులయ్య దంపతులకు ఘన సన్మానం.



గంగులయ్యకు దంపతులను సన్మానిస్తున్న గ్రామ ప్రజలు.

తనకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

తనకల్లు మండలంలోని మార్పుర వాండ్లపల్లికి చెందిన చెరుకూరు గంగులయ్యకు డాక్టరేట్ వచ్చినందుకు గ్రామ ప్రజలు పూలమాలతో సత్కరించి సన్మానించడం జరిగిం ది. లేపాక్షిలో శ్రీకృష్ణదేవరా లయ కాలం నాడు వెలసిన శ్రీ వీరభద్రస్వామి పుణ్యక్షేత్రం మరి యు టూరిజం ప్లేస్ నందు ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యనరకమంనకు ముఖ్యఅతిథులుగా గుడిబండ ప్రిన్సిపాల్ ప్రసాద్, ముఖ్యఅతిథులుగా రాష్ట్రీ య హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగేంద్ర, మానవహక్కుల పరిరక్షణ సంస్థ వారు గంగులయ్యతో సేవలను పొందినవారు కావడంతో వారు అందరూ కలిసి 148మందితో డాక్టర్ చెరుకూరి గంగులయ్య వారి సతీమణి శ్రీమతి శ్రీ రాజమ్మగారికి ఇద్దరికి శాలువాలు కప్పి గజమాలతో సన్మానించారు. తరువాత ఈ కార్యక్రమానికి వచ్చిన అనాథ, వృద్ధ, ఆశ్రమం అధినేత, ఫౌండర్ అయిన మంజులమ్మ, మిత్రులు, బంధువులు, హెచ్‌ఆంసిసిఐ వారు, శ్రేయోభిలాషులు సన్మానానికి వచ్చిన వారు శాలువాలు కప్పి పూలమాలతో సన్మానించారు. ప్రిన్సిపాల్ ప్రసాద్, వృద్ధ ఆశ్రమం అధినేత మంజులమ్మ, సంపంగి గోవర్ధన్, శివకుమార్, కోట కొండ కిష్టప్ప, సుబ్బరాయుడు, నాగరాజు, కురుకుట గోవిందు, ధర్మవరం రామాంజినేయులు, గుమ్మఘట్ట ఈశ్వర్య, శంకరప్ప, చంద్రబాను, చతుర్వేది, నందకుమార్, శివన్న, నరేష్, రాజు ముఖ్యులుగా పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఉప సర్పంచ్ మృతి.

నల్లచెరువు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయితీ ఉప సర్పంచ్ వై.పార్వతమ్మ(65) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెదేపా మద్దతురాలుగా గెలుపొంది ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. పలువురు తెదేపా కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.



ఉప సర్పంచ్ పార్వతమ్మ ఫైల్‌ఫోటో

# స్వయం సేవకులుగా కార్యం నిర్వహించినప్పుడు మాత్రమే విజయం సాధ్యం

## - కన్నడ చైతన్య వేదిక సత్కారంలో కాసాపా అధ్యక్షుడు నిష్టిరుద్రప్ప



కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిష్టి రుద్రప్పను ఆత్మీయంగా సన్మానిస్తున్న కన్నడ చైతన్య వేదిక పదాధికారులు

బళ్లారి, డిసెంబర్30, ప్రభాతవార్త; ఇక్కడ కన్నడ చైతన్య వేదిక ఆధ్వర్యంలో 88వ అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం బళ్లారి జిల్లాలో జరిగేలా ప్రయత్నం చేసి విజయం సాధించిన కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిష్టి రుద్రప్పను ఆత్మీయంగా సత్కరించి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నిష్టి రుద్రప్ప 2025లో అఖీల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం బళ్లారి జిల్లాలో జరపాలని తాను చేసిన విజ్ఞాపన, ప్రయత్నం కారణంగా జిల్లాలో సమ్మేళనం నిర్వహించేందుకు కేంద్ర కన్నడ సాహిత్య పరిషత్ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బళ్లారిలోని కన్నడిగులు స్వయం సేవకులుగా సేవలు అందించినప్పుడు మాత్రం సమ్మేళనం జయప్రదం అయ్యేందుకు సాధ్య పడుతుందని, ఇక్కడ ఏ జాతి, కులం, ధర్మం, పక్షబేధాలు వీడి కన్నడ మాత భువనేశ్వరి జాతరను అత్యంత ఘనంగా, వైభవోపేతంగా చేయాల్సి ఉంటుందన్నారు. వేదిక మహిళా అధ్యక్షురాలు జ్యోతిప్రకాష్, అధ్యక్షుడు బి.ఎస్.ప్రభుకుమార్, కన్నడ సాహిత్య పరిషత్‌కు చెందిన అజయ్‌బణకార్, తిప్పే రుద్రప్ప, డా.శివలింగప్ప, హనుమంతప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్‌ను సన్మానించిన కమలమ్మ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మాల కార్పొరేషన్ చైర్మన్ డిఆర్ పెదపూడి విజయ్‌కుమార్‌ను తాడిపత్రి పట్టణానికి చెందిన మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ ఘనంగా సన్మానించారు. సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సమావేశానికి తాడిపత్రి నుండి మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కుటుంబ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ఎస్‌సిలందరూ లబ్ది పొందేలా చేస్తామ న్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు అండగా నిలుస్తూ వారి అభ్యున్న తికి పాటుపడు తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌క ళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు మాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశంనకల్పించిన జె.సిప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలకు రుణపడి వుంటానని ఆమె పేర్కొన్నారు. త్వరలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం తన కార్యాచరణ ప్రకటిస్తానని ఆమె మీడియాకు తెలిపారు.



విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న కమలమ్మ

# విజయమణి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన విజయమణి సేవా ఫౌండేషన్ నిర్వాహకులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీచింతల వేంకటరమణ స్వా మి దేవస్థానం వద్ద వున్న యాచకులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. చలికాలం కావడంతో యాచకులు ఇబ్బంది పడుతున్న విష యాన్ని తెలుసుకున్న రాధా కృష్ణ వృద్ధులకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆపదలో వున్న వారికి సహాయం చేయుటకు విజయమణి సేవా ఫౌండేషన్ ముందుంటుందని ఆయన తెలియచేశారు.



దుప్పటి అందచేస్తున్న రాధాకృష్ణ

## జాతీయ కమిటీ సమావేశంలో పాల్గొన్న భీమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి

పుట్లూరు,
డిసెంబర్ 30 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా పార్లమెంట్‌లో మద్దతు ధర చట్టం చేయాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులు భీమిరెడ్డి జగదీశ్వర్‌రె డ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు బీహార్ రాష్ట్రం ముజాఫర్‌పూర్ జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు చట్టాలు రద్దు చేసి రైతు పండించిన పంటలకు మద్దతు ధర నిర్ణయించేలా చట్టం తీసుకరావాలన్నారు. కేరళ తరహాలో రైతు రుణ విముక్తి చట్టం దేశమంతా అమలు చేయాలని అలాగే నకిలీ విత్తనాలు, ఎరువులు తయారు చేసే కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్యనున్న జలవివాదాలను పరిష్కరించాలని, వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి కింద లక్ష కోట్లు ప్రకటించాలని రైతు సమస్యలపై రానున్న రోజుల్లో వివిధ చోట్ల సదస్సులు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మంజూరి తిరుమలరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్‌రెడ్డి

# కమలపాడులో పౌరహక్కులపై అవగాహన సదస్సు

యాడికి,
డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీ రచ్చకట్ట వద్ద సోమవారం డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పౌరహక్కులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంటరానితనం అమానుషమని అందుకు శిక్షలు జమానాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలోని ఆలయాల్లో ప్రవేశం, ప్రజానీటి వనరులు ఉపయోగించుకొనుటకు క్రమము, రెండు గ్లాసుల పద్ధతి నివారణకు తీసుకోవాల్సి న చర్యల గురించి వివరించారు. గ్రామస్థా యిలో ఎస్‌సి, ఎస్‌టిలపై అగ్రవర్ణాలు జరిపే అసాంఘిక కార్యకలాపాలకు సివిల్ క్రిమినల్ చర్యలకు పాల్పడే వారికి తగిన చర్యలు గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కంబగిరిస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పౌరహక్కుల గురించి వివరిస్తున్న డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు

# అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

పుట్లూరు,
డిసెంబర్ 30 ప్రభాతవార్త

అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలని వామపక్షపార్టీలు సోమవారం డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు డి.పెద్దయ్య, సూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయకార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెద్దిరాజు, పెద్దయ్య, ఓబుళపతి, భాస్కర్‌రెడ్డి, పెద్దన్న, నాగభూషణం, శివ, కుళ్లాయప్ప, దేవరా జు, ఆదినారాయణ, నారాయణ, నాగముని, రామాంజి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.





నిరసన తెలుపుతున్న వామపక్షపార్టీల నాయకులు

# అర్హులకు సుకన్య ఖాతాలు తెరవండి

## - రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి





నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

యాడికి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పోస్టాఫీసుకు వచ్చే వినియోగదారుల్లో అర్హులను ఎంపిక చేసుకుని వారికి సుకన్య పొదుపు ఖాతాలు తెరవాలని పోస్టాఫీసుకు వచ్చే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక పోస్టాఫీస్ సిబ్బందిని కర్నూల్ పోస్టల్ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని రాయలచెరువు గ్రామంలోని పోస్టాఫీసును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోస్టాఫీసు ఇన్సూరెన్స్ పాలసీలు, పోస్టల్ బ్యాంకు సేవలు వంటి సౌకర్యాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారునీ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ రంజన్‌రెడ్డి, పోస్టల్ సిబ్బంది మహబూబ్‌బాష, అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు కొనసాగిన తేదేపా సభ్యత్వ నమోదు -250 మందికి సభ్యత్వం

పుట్లూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు రెండవ రోజు సోమవారం కొనసాగింది. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గ్రామసర్పంచు శివరామయ్య ఆధ్వర్యంలో ఆయన సొంత ఖర్చుతో 250 మందికి తేదేపా సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గ్రామాల్లో నెల కొన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. తేదేపా సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలు వీధినపడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 5 లక్షల ప్రమాదబీమా ప్రకటిం చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివరామయ్య, తేదేపా శ్రేణులు సూర్యనారాయణ, భగవత్, నాగేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకట రామిరెడ్డి, కృష్ణ, ఇంద్ర, ఎస్.నాగేశ్వర్‌రెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి సభ్యత్వంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

# శివాలయంలో సోమావతి అమావాస్య పూజలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

సోమావతి అమావాస్యను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణ సమీపం లోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆల య ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు స్వామివారికి పంచామృ తాభిషే కాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో పాటు నాగాభరణంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వ రిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణ శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

# పప్పుశనగ పంట బీమాకు నేడు చివరి తేదీ

పుట్లూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పప్పుశనగ పంట బీమాకు మంగళవారం చివరి తేదీ అని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని పేర్కొన్నారు. ఎకరాకు 450 రూపాయలు చెల్లించాలన్నారు. ప్రస్తుతం పప్పుశనగ అంత ఆశాజనకంగా లేదని కావునా విలేజ్ ఇనూ్సరెన్స్ స్కీమ్‌లో భాగంగా ప్రతి గ్రామంలో నిర్వహించే పంట కోత ప్రయోగాల ఆధారంగా వచ్చే దిగుబడిని పరిగణలోకి తీసుకుని ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంన వల్ల పప్పుశనగ పంటకు ఫ్యూజేరియం విల్ట్, అలాగే వేరుకుళ్లు తెగులు ఉధృతి అధికంగా వుందని వాటి నివారణకు హెక్సాకొనజోల్ 400 మి.లీ లేదా థియోఫనేట్ మిథైల్ 400 మి.లీ ఒక ఎకరానికి నేల మొత్తం తడిచేలా పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా పప్పుశనగ 6242 హెక్టార్లలో సాగులో ఉందని పంట గురించి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి తెలియచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు.

# ఎకరాకు 20 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేయాలంటూ రైతుల ప్రతిఘటన



డి.సి. కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేస్తున్న కన్నడనాడు రైతుసంఘం పదాధికారులు

బళ్లారి, డిసెంబర్30, ప్రభాతవార్త; రైతుల నుంచి ప్రతి ఎకరాకు 20 క్వింటాళ్ల జొన్నను మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కన్నడనాడు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు డి.సి. కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. సంఘం అధ్యక్షుడు ఈశ్వరప్ప ప్రభుత్వానికి రాసిన వినతి పత్రాన్ని డి.సి.కార్యాలయం అధికారికి అందజేశారు. 2024–25 సంవత్సరపు ఖరీఫ్ సీజన్‌లో పండించిన తెల్ల జొన్నను ప్రభుత్వం కనీస మద్దతు ధర యోజన కింద ప్రతి రైతు నుంచి ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున కనీసం 150 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే రైతులు ఎకరాకు 25 క్వింటాళ్ల మేరకు పంట పండిస్తున్నారు. మార్కెట్‌లో జొన్న ధర రూ.1800 నుంచి రూ.2100 వరకు కొనుగోలు చేయడం జరుగుతున్నది, ఇలాగైతే రైతులు 10 క్వింటాళ్లు మాత్రం మద్దతు ధరతో విక్రయించి మిగిలిన జొన్నలు ఎక్కడ అమ్ముకోవాలని ఈశ్వరప్ప ప్రశ్నించారు. మళ్లీ ఏపీఎంసీకి జొన్నలు తీసుకెళ్తే అక్కడ తక్కువ ధరకు అడుగుతారని, ఇది రైతులకు మళ్లీ సంకష్టానికి గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వమే ప్రతి రైతు నుంచి ప్రతి ఎకరాకు 20 క్వింటాళ్లు కొనుగోలు చేసేలా ఆదేశించాలని, లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేపట్టేందుకు వెనుకాడమని హెచ్చరించారు.

# ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేత

అమడగూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.రామనాథరెడ్డి, ఎంపిడిఒ గడ్డం మునెప్పకు వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ మండలంలోని దళితల స్మశానవాటికలకు ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని, స్మశానవాటిక లేని గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి స్మశానవాటిక మంజూరు చేయాలన్నారు. అలాగే దళిత వాడల్లో మంచినీటి ట్యాంకలు, కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలన్నారు. దీనిపై స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరలోనే అన్ని సమస్యల ను పరిష్కరిస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు పేట సురేష్, మండల జాయింట్ సెక్రటరీ దొడ్డప్ప, అమడగూరు పంచాయతీ కమిటీ అధ్యక్షుడు అంజనప్ప, చిన్నగానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాయణ, బురుజు చంద్ర, యలపల సూర్యనారాయణ, నవీన్, తుమ్మల బురుజు రామచంద్ర, గంగాద్రి, అంజనప్ప, మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10వరకు ఎస్సీ కుల గణనపై సోషల్ ఆడిట్

రామగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఎస్సీ కుల గణనపై సోషల్ ఆడిట్‌పై మాట్లాడుతున్న దృశ్యం

జిల్లాలో ఎస్సీ కుల గణనపై జనవరి 10వ తేది వరకు సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ జనాభా, వారి వివరాలు పేరు, ఆధార్ నెంబర్, పుట్టినతేది, వయస్సు, ఉపకుల, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత,వృత్తి,వ్యవసాయం, ఇతరవివరాలపై సోషల్ఆడిట్ నిర్వహించనున్నారని ఆయన చెప్పారు. శుక్రవారం నుంచి గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శన తదుపరి డిసెంబర్ 31వ తేది వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని ఆయన అన్నారు. జనవరి 10న కుల గణన తుది వివరాలు పొందు పరచడం జరుగుతోందని ఆయన చెప్పారు. డేటాపై అభ్యంతరాలను విఆర్ఓ స్వీకరిస్తారని, వీటిని మూడు దశల్లో తనిఖీ చేస్తారని తెలిపారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను విఆర్ఓ పరిశీలించి వివరాలను సంబంధిత రెవెన్యూ అధికారికి నివేదిస్తారని ఆయన చెప్పారు. వీటిని పున:పరిశీలించి తహశీల్దారుకు సిఫార్సు చేస్తారని తహశీల్దారు, విఆర్ఓ నివేదిక వివరాలు పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని పోర్టల్‌లో పొందుపరుస్తారని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మార్పిఎస్ నాయకులు ఎంపిడిఓ, ఎమ్మార్వోని కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు త్వరగా కులగణన చేయించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే లింగమయ్య, నాగరుషి తదితరులు తెలిపారు.

## సోలార్ సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోండి

అగళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తోంది. కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్‌పేరిట ప్రతిఇంటిపై సోలార్‌ప్లేట్లను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీ గృహాలకు 2 కిలోవాట్స్ విద్యుత్ ఫ్రీగా దొరుకుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ నిజాముద్దీన్ లైన్‌మెన్ నరసింహమూర్తి తెలిపారు. బిసి, ఓసి కుటుంబాలకు రూ.30వేలు సబ్సిడిని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అంటే నెలకు 3, 4, 5 వేల రూపాయల విద్యుత్ బిల్లు వచ్చే వారికి ఇంకా దాని కన్నా ఎక్కువ విద్యుత్ బిల్లు వచ్చే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. సూర్యఘర్ కింద 2 కిలోవాట్ విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోంది. 2 వాట్స్ విద్యుత్ వాడుకోకుండా మిగిలితే దాన్ని తిరిగి సూర్యఘర్ వారికి, విద్యుత్ శాఖకు తిరిగి అందిస్తే ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. దానికే ఈ అవకావాన్ని విద్యుత్ బిల్లు అధికంగా వచ్చేవారు, ఎస్సీ, ఎస్టీలవారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు. మండలంలో సూర్యఘర్ ప్లేట్ల అమరిక అప్పుడే జరుగుతోందన్నారు.

## పిఏసిఎస్‌లో సభ్యత్వం ఉన్న వారికి ఈకెవైసి

అగళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పిఏసిఎస్ (రైతువ్యవసాయ పరపతిసంఘం)లో సభ్యత్వం ఉన్న రైతులకు సచివాలయాల్లో రైతుల ఆధార్‌కార్డును సేకరించి ఈకెవైసి చేస్తోంది. ఈకెవైసి చేస్తేరైతులకు ప్రభుత్వంనుంచి అందేసబ్సిడిరుణాలు, ఎరువులు, పనిముట్లు, అందుతాయని కార్యదర్శి రంగనాథ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్ర తెలిపారు. సహకార సంఘ ఎన్నికల్లో ఓటు హక్కును పొందుతారని ఎరువులు, విత్తనాలు వంటి వాటిపై రాయితీ వర్తిస్తుందని, రైతు భరోసా వంటివి పొందవచ్చన్నారు. విపత్తు వచ్చి పంట నాశనం అయితే భీమా పొందవచ్చు అన్నారు. రుణమాఫీకి అర్హులు అవుతారన్నారు. అది తక్కువ వడ్డీ రూ.3కే రుణాలు అందుతాయని తెలిపారు. కావున రైతు పరపతి సంఘాల్లో సభ్యత్వం ఉన్నవారు తప్పనిసరిగా ఇకెవైసీ చేసుకోవాలని వీరు సూచించారు.

## కేంద్రమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి..!

- సిపిఐ పార్టీ అధ్యక్షురాలు,

మడకశిర టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త,



సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దృశ్యం

కేంద్ర మంత్రి అమిషా వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ అధ్యక్షురాలు ఆర్ జి.పవిత్ర నిరసనలు తెలిపారు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వాక్యాలు ఖండిస్తూ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఐ పవిత్ర ఆధ్వర్యంలో సిపిఎం కెవిపిఎస్ పలు విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర మాట్లాడుతూ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ అని ఎన్ని సార్లు పలుకుతారు. అంబేద్కర్ పేరుకు బదులుగా భగవంత్ ను పేరు అనుకుంటే స్వర్గం ప్రాప్తి జరుగుతుందని భారత రాజ్యాంగం నిర్మత అంబేద్కర్ పై వాక్యాలు చేసిన అమిత్ షా బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రామాంజనేయులు. కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు యోగానంద. పిడిఎఫ్ యు జిల్లా అధ్యక్షుడు ఉమేష్. సిపిఐ నాయకులు అంజలి,కన్యాకుమారి,రాజ్యలక్ష్మి ముత్యాలమ్మ రత్నమ్మ, శశి,చౌడప్ప,మూర్తి,కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే పరిటాల సునీత..

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్, 30(ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా, చెన్నేకొత్తపల్లి మండలం, న్యామద్దల, పంచాయతీ పరిధిలోని, హరియాన్ చెరువు గ్రామంలో, మంగళవారం, ఉదయం 7.30గంటలకు, ఎన్టీఆర్, భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం, నిర్వహిస్తారు , ఈ కార్యక్రమానికి, రాప్తాడు శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ,హాజరవడం జరుగుతుందని, ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తెలియజేశారు.

## నేడు పెన్షన్ పంపిణీలో నాయకులు పాల్గొనండి

అమరాపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండల కన్వీనర్ గణేష్

మండలంలో ప్రతి గ్రామంలోనూ మంగళవారం పింఛన్లు పంపిణీ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో మండలంలోని టిడిపి శ్రేణులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ గణేష్ కోరారు. 1నూతన సంవత్సరం కావటంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ ఇస్తున్న విషయం గురించి లబ్దిదారులకు వివరించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆదేశించినట్లు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు స్థాయిలో అందరు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

## 14 మహిళా సంఘాల నుండి 20లక్షల నిధులు ఇతరుల ఖాతాకు మళ్లింపు

సమగ్ర విచారణచేసి న్యాయం చేయాలని నిరసన



మండల సమైక్య కార్యాలయం వద్ద మహిళలు నిరసన దృశ్యం

అమరాపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలో వీరాపురం గ్రామంలో మమత గ్రామఖ్య సంఘం క్రింద ఉన్న దాదాపు 14 సంఘాల నుండి డబ్బులను ఇతరుల ఖాతాకు మళ్ళించి తమకు తెలియకుండా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టరితే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మహిళా సంఘాల సభ్యులు డిఆర్డిఏ వెలుగు మండల సమైక్య కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో పనిచేసిన ఆనిమేటర్, వెలుగు సిసి లుకలిసి సంఘ సభ్యులకు తెలియకుండా ప్రోర్జరిసంతకాలతో నిధులను తమకు సంబంధించిన వ్యక్తుల ఖాతాలోకి 20లక్షల, 40వేల, 356 రూపాయలను మళ్లించి సంఘం నిధులను స్వాహ్ చేసినట్లు మహిళలు ఆరోపించారు. గత మూడు నెలలుగా దీనికి సంబంధించిన వివరాలను వెలుగు అధికారులకు ఇచ్చిన కూడా తమకు న్యాయం చేయలేదని మహిళలు పేర్కొన్నారు. అధికారులు తూతూ మంత్రంగా విచారణను ప్రారంభించారని తమకు మాత్రం ఏలాంటి న్యాయం జరగలేదని సంఘాలు వెలుగునిస్తూందని వస్తే మా జీవితాల్లో చీకట్లను నింపిందని మహిళలు నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగేదాకా ఇక్కడి నుండి కదలమని వెలుగు కార్యాలయం వద్ద కూర్చుని మహిళలు తమకు జరిగిన అన్యాయంపై గళం విప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు కార్యాలయం వద్దకు వచ్చి దీనిపై పూర్తి వివరాలు సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అందుకు మహిళలు మకుమ్మడిగా తమకు న్యాయం జరగదని ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా ఏసీ మరియు ఏపీఎం ముత్యాలప్ప లు నిధులు మళ్లింపు సమయంలో విధులు నిర్వహించిన సిసి సన్నప్ప ను పిలిపించి మహిళలకు సమాధానం చెప్పాలని పేర్కొనడంతో సిసి మాట్లాడుతూ ఇవ్వాలని తనకు తెలియదని తన సంతకం కూడా ప్రోజరీ చేసినట్లు దీనిపై పూర్తి సమాచారం తనకు తెలియదని ఆయన తెలియజేయగా అందుకు మహిళలు సమ్మతించలేదు. ఈ విషయాన్ని డిఆర్డిఏ పిడి నరసయ్యకు ఏసి నాగరాజు ఫోన్ ద్వారా వివరించగా త్వరలోనే ప్రత్యేక బృందం ద్వారా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళ సంఘాల సభ్యులు మాట్లాడుతూ దాదాపు 20లక్షల 40వేల రూపాయలు శ్రీనిధి,సిఐఎఫ్ తో పాటు మహిళా సంఘాల నిధులు ఇతరుల ఖాతాకు మళ్లించి మహిళా సంఘాలకు అన్యాయం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని ఈ నిధులను రికవరీ చేయాలని కోరారు. అదేవిధంగా ఆని మేటర్‌గా విధులు నిర్వహించిన వ్యక్తి తమ కుటుంబ సభ్యుల పేరిట నగదును వాడుకున్నట్లు ఇతనిపై చెడ్డదీసి చర్యలు తీసుకోవాలని మమతా గ్రామైక్య సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఆనిమేటర్ తల్లి గ్రామ సంఘం లీడర్ గా ఉన్నందున ఆమె సహకారంతో కూడా సంఘాల సభ్యులకు అన్యాయం చేశారని వారు పేర్కొన్నారు. పిడి హామీతో నిరసనను మహిళలు విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్ఐ రామాంజనేయులు హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ లు బందోబస్తు నిర్వహించారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 30(ప్రభాతవార్త



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం,

మండలం పరిధి లోని గంగినేపల్లి, గ్రామంలో, అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థులకు కంటి పరీక్షలు, ఉరుకుందప్ప ఆప్తాలమిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో, నిర్వహించారు, మంగళవారం, పాఠశాలలో ని,పిల్లలందరికి కంటి పరీక్షలు చేసి, వారిలో కంటి సమస్యలు ఉన్న పిల్లలు కు అద్దాలు కొరకు సిఫారస్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అప్తాలామిక్ ఆఫీసర్ మాట్లాడుతూ, పిల్లలు ఆడుకొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, అలాగే కంటి సమస్యలు వస్తే దగ్గర లోని గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి డాక్టర్ తో చూపించుకో వాలి, అంతే గాని నాటు వైద్యం చేయకూదని ఆలా చేస్తే కంటికి ప్రమాదం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్. ఎమ్ వాణి ,ఉపాధ్యాయులు,అలాగే హెచ్ ఏ,శ్రీనివాసులు, సిహెచ్ఓ, ఐశ్వర్య, ఏఎన్ఎం,కృష్ణమ్మ. ఆశ రాజేశ్వరి, పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణం



సిమెంట్ రోడ్డు వేసిన దృశ్యం

గుడిబండ డిసెంబర్ 30 ప్రభాతవార్త:

మండల కేంద్రం లోని బస్టాండ్ నుండి బ్యాంకు సర్కిల్ వరకు సిమెంటు రోడ్డు వేయడం తో గుడిబండ గ్రామ స్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోకుండా గుంతలమయమైన రోడ్డును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ నాయకులు చొరవ తీసుకుని సిమెంటు రోడ్డును నిర్మించారు ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి వనజా శశిధర్, తెదేపా జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్ మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ల చొరవతో గ్రామాలలో సిమెంటు రోడ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు.

## వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప



వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ

గుడిబండ డిసెంబర్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఫళారం క్రాస్ వద్ద ఎస్ఐ రాజ్ కుళ్ళాయ ప్ప వాహనాల తని ఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహ నాలు నడపరాదని తెలిపారు.అలాగే వాహనాల రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చంద్రశేఖర్ కానిస్టేబుల్స్ పాతన్న,మస్తాన్ రెడ్డి,రామప్ప తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోవెలమూడి నారాయణ రావు సేవలు ఎనలేనివి - మాజీ మంత్రి పల్లె



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లా టిడిపి జోనల్ కమిటీ అధ్యక్షుడు కోవెలమూడి రవీంద్ర చౌదరి (నాని)గారి తండ్రి కోవెలమూడి నారాయణరావు సంస్మరణ సభకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద వెంకమరాజు కళ్యాణ మండపంలో సోమవారం కోవెలమూడి రవీంద్ర తండ్రి నారాయణ రావు గారి సంస్మరణ సభకు మాజీమంత్రి హాజరై కోవెలమూడి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నారాయణరావు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నారాయణరావు లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటు అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాల నుంచి మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, హిందూపురం ఎంపీ పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యేలు పరిటాల సునీత , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి,ఆమె భర్త రామచంద్ర రావు,పుట్టపర్తి రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్, టిడిపి నాయకులు మహమ్మద్ రఫీ, శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలను సద్వినియోగం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సోమశేఖర్

బత్తలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ సూచించారు. సోమవారం మండలంలోని కోడేకండ్ల ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా ప్రజల ప్రాథమిక హక్కులపై పౌరహక్కుల దినోత్సవ అవగాహన సదస్సును సర్పంచు బండి సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురై ఉంటే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేస్తారన్నారు. ఇప్పటికీ గ్రామాలలో పెత్తందార్లు వెట్టి చాకిరి చేయించడం, దౌర్జన్యాలు చేయడం, బాలకార్మికులను వేధిస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిని ఉపేక్షించబోమన్నారు. కొందరు ఎస్సీ యాక్ట్ ను దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నిస్తుంటారని, అలాంటి వారి మాటలకు మోసపోవద్దని సూచించారు. గ్రామాలలోని ప్రజలందరూ ఒక్కటేనని, అందరూ కలిసి సామరస్యంగా జీవించాలని, ఘర్షణలకు, కక్షలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సదస్సులో ఏపీఎం సుదర్శన్ రాజు, సీఎస్టీ శారద. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి

బత్తలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్సై సోమశేఖర్

వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ పేర్కొన్నారు. సోమ వారం బత్తలపల్లిలో ఆయన వాహనాలను తనిఖీ చేసి డ్రైవర్లకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు అమలుపై దృష్టి సారిస్తూ డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్. రాంగ్ పార్కింగ్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఓవర్లోడ్తో ఆటోలలో ప్రయాణీకులను తరలించవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, రేసింగ్లు నిషేధమన్నారు. రోడ్డు భద్రత ఉల్లంఘనలపై వాహనచోదకులకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## శరీరంలో వివిధ రోగాలు కంటి ద్వారా తెలుసుకొనే అవకాశం ఉంది

- విశ్రాంత కంటి వైద్య నిపుణులు డాక్టర్ నర్సింహులు

ధర్మవరం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కంటి చూపు మానవునికి శరీరంలో అతి ముఖ్యమైన ఒక భాగం అని, ఆ భాగము ద్వారానే శరీరంలోని వివిధ రోగాలను తెలుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విశ్రాంత కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురంలోని మెడికల్ కాలేజీలో గల ఐఎంఏ హాల్‌లోగల కంటి అనే కిటికీ ద్వారా జబ్బులపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ నరసింహులుతోపాటు ఐఎంఏ ప్రత్యేక వైద్య నిపుణులు విచ్చేశారు. ఈ అవగాహన సదస్సులో వివిధ విభాగాల మెడికల్ వైద్యాధికారులు, ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొన్నారు. వివిధ నిష్ణాతులైన సభ్యులు పలు వవిషయాలతోపాటు వివిధ రోగాలు, వాటిఇని నిష్పత్తి చేసుకునే విషయాలను తెలియజేశారు. తదుపరి డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ.. రక్తనాళాలు కంటి ద్వారా మాత్రమే చూసే అవకాశం ఉందని, కంటి ద్వారా షుగర్, బిపితోపాటు వివిధ రోగాలు కూడా తెలిసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శరీరంలోని వివిధ భాగాలలో గల రోగాలను కూడా కంటి ద్వారా చూసే అవకాశం మాకు మాత్రమే ఉందని తెలిపారు. కంటి సమస్యలపై సమన్వయంతో పలు విషయాలను కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. మెదడులో జరిగే పరిణామాలు కంటి ద్వారానే ప్రస్ఫుటం అవుతాయని తెలిపారు. కిడ్నీలలోని రక్తనాళాలు, కన్నులోని రక్తనాళాలు ఒకే విధంగా ఉంటాయని వారు తెలిపారు. అంతేకాకుండా కంటికి సంబంధించినటువంటి వివిధ రోగాలు, వాటి నివృత్తిని చేసే పలు అంశాలను స్లైడ్ ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ అక్బర్, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ అనంతపురం లక్ష్మణ ప్రసాద్, అధ్యక్షులు శ్రీనాథ్ చేతులు మీదుగా డాక్టర్ నరసింహులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్య నిపుణులతోపాటు, వివిధ విభాగాల ప్రత్యేక వైద్య నిపుణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వెంకటాంపల్లి పెద్ద తండాకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయనున్న మంత్రి



రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల పరిధిలోని వెంకటాంపల్లి పెద్దతండాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు మంత్రి గ్రామానికి చేరుకొని ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పంపిణీ చేస్తారని సమాచార పౌరసంబంధాలశాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## రాయంపల్లి రోడ్డును ధ్వంసం చేసిన ప్రైవేటు వ్యక్తులు..!

-మా స్థలంలో రోడ్డు వేశారంటూ ధ్వంసం చేసిన వైనం

-పోలీసులకు పిర్యాదు చేసిన మండల ఇంజనీర్



రాయంపల్లి ప్రధాన రహదారిను ధ్వంసం చేసిన దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికు ఆనుకొనివున్న రాయంపల్లి ప్రధాన రహదారిను (పంచాయతీరాజ్ రోడ్డు) కొందరు ప్రైవేటు వ్యక్తులు ధ్వ ంసం చేయడం చర్చనీయాంశంగా మారింది. తమ పట్టా భూమిలో కూడా రోడ్డు వేశారంటూ రాయంపల్లి,



ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన బోర్డులను తొలగించి ముందు వైపున నాటించిన దృశ్యం

నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాల మీదుగా బొమ్మనహాల్ మండలానికి వెళ్లే ప్రధాన రోడ్డును కొందరు వ్యక్తులు దగ్గరుండి జేసీబీతో ఆదివారం ధ్వంసం చేయించి సోమవారం అక్కడున్న ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద జరిగిన రోడ్డు పనులను తెలియజేసే బోర్డులను తొలగించి ముందు వైపున నాటించారు. దీంతో ప్రధాన రోడ్డు గుండా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతోపాటు ఆయా గ్రామాల ప్రజలతోపాటు, స్థానికులు మండిపడుతున్నారు. పదుల సంవత్సరాలుగా ఉన్న రోడ్డును ప్రైవేటు స్థలంలో వేశారని ఇప్పుడు ధ్వంసం చేయడం దారుణమని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని వారి నుండి రోడ్డు పునః నిర్మాణానికి అవసరమైన మొత్తాన్ని వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఉదయం పంచాయతీరాజ్ మండల ఇంజనీర్ రవీంద్ర ప్రైవేటు వ్యక్తులు ధ్వంసం చేసిన రాయంపల్లి రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన అనుమతి లేకుండా రోడ్డును ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మంగళవారం రోడ్డు ధ్వంసం విషయమై పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ జరుగనున్నట్లు తెలుస్తోంది.

## యువకుడు కనబడకుండా పోవడం పై కేసు నమోదు

- యుపిఎస్‌సిఐ బి.మహానంది



కనబడకుండా పోయిన యువకుడు చింతా సతీష్ ( ఫైల్ ఫోటో )

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణానికి చెందిన చింతా సతీష్ అనే 17 సంవత్సరాల వయసు గల యువకుడు కనబడకుండా పోవడంపై కేసు నమోదు చేసినట్లు ఉరవకొండ యుపిఎస్ సీఐ బి.మహానంది సోమవారం తెలిపారు. చింతా సతీష్ ఈనెల 23వతేది నుండి కనపడటం లేదని యువకుడి తల్లి చింతా లక్ష్మీదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరికైనా ఈ యువకుడి ఆచూకీ తెలిస్తే ఉరవకొండ సీఐ మొబైల్ నెంబర్ 9490108514, ఎస్సై మొబైల్ నెంబర్ 9440740876 సమాచారం అందించాలని ఆయన కోరారు.

## సొసైటీలో మెంబర్ షిప్ ఉన్నవారు ఈ కేవైసీ చేసుకోండి



సొసైటీ సీఈఓ గురుమూర్తి

అమరాపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

అమరాపురం సహకార సంఘం సొసైటీ యందు మెంబర్ షిప్ కలిగిన రైతులు తప్పక చేయించుకోవాలని సహకార సంఘం సీఈవో గురుమూర్తి తెలిపారు. గ్రామ సచివాలయం నందు ఈ కేవైసీని చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సత్వరమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అమరాపురం సహకార సంఘం పరిధిలో 3981మంది సభ్యత్వం కలిగిన రైతులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## మహిళా సంఘాలకు మస్తుగా రుణాలు

### - 7.60 కోట్ల రుణాలు - మేనేజర్ రవిచంద్ర

అగళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ప్రభాతవార్తతో మాట్లాడుతున్న మేనేజర్

స్వయం సహాయక సంఘం మహిళలు స్వాలంభన సాధించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం విరివిగా రుణాలను అందజేస్తుంది. అందులో భాగంగా అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకులో బ్యాంకు లింకేజీ కింద 66 ఖాతాలకుగాను 7.60 లక్షల రుణాలను అందజేసినట్లు మేనేజర్ రవిచంద్ర తెలిపారు. ఈ డబ్బులతో మహిళా సంఘ సభ్యులు అప్పడాల తయారీ, ఊరగాయల తయారీ, బిడిల తయారీ, పూల వ్యాపారం, చిన్న తోపుడు బండ్ల వ్యాపారం, చిన్న హోటళ్ల నడపడం వంటి పనులు చేసుకుంటూ వృద్ది సాధించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహిళా సంఘాలను విరివిగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ కోరారు.

## నలుగురు పేకాట రాయల అరెస్ట్ 3720 స్వాధీనం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త



అరెస్టు చూపుతున్న ఎస్ఐ నరేంద్ర కుమార్

మండలంలోని మంచిరెడ్డి పల్లి ఫారెస్ట్ లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ నరేంద్ర కుమార్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై రైడ్ చేయగా పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 8720 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

## అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులకు యన్ సి సి లో బంగారు పతకాలు

బ్రహ్మసముద్రం.డిసెంబర్ 30. ప్రభాతవార్త



యన్‌సిసి విదుర్ధినిలతో కళాశాల సిబ్బంది

మండల కేంద్రం లోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల యన్ సి సివిద్యార్థినులకు అనంతపురం 6 వ ఆంధ్రా యన్ సి సి బెటాలి యన్ వారు నిర్వహిం చిన 12 వ అన్యువల్ ట్రినింగ్ క్యాంప్ నందుపాల్గొని వివిధ కాంపిటీషన్స్ నందు సర్టిఫికెట్స్ బంగారు పతకాలు సాధించారు. పది రోజులుపాటు కర్నూల్ గ్రూప్ నందు వివిధ కళా శాలలు.పాఠశాలల విద్యార్థులు క్యాంప్ నందు పాల్గొన్నారు.ఇందులో భాగంగా. ఫైరింగ్. మ్యాఫ్ రిడింగ్. హెల్త్. అన్డ్ హైజీన్ వివిధరకాలైన అంశాలతో.ట్రైనింగ్ జరిగింది. కల్చరల్ నందు గేమ్స్ నందు యన్ సి సి వీద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఇందులో అహల్య, అనూష, శ్రావణి, కావ్యా భాయి, గౌరీ, దీక్ష, గౌతమి, పల్లవి, లావణ్య, ఇందు, అంకిత, భవ్యశ్రీ, బహుమతులు పొందారు వీరిని కళాశాల ప్రిన్సిపల్ సౌభాగ్యలక్ష్మి, అధ్యాపకులు. విద్యార్థినిలు. పి డి సంగీత శశికళ. అభినందించారు.

## పండ్లు, కూరగాయాలు విక్రయిస్తూ ఏఐఎస్ఎఫ్ వినూత్న నిరసన..!

### -ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యా, వసతి దీవెన బకాయిల విడుదలకు డిమాండ్

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



క్లాక్‌టవర్ కూడలిలో పండ్లు, కూరగాయాలు విక్రయిస్తూ వినూత్నంగా నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లోవున్న ఫీజు రీయంబర్స్ మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందంటూ, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు జీఓ నంబర్ 77న రద్దు చేయకపోవడాన్ని నిరశిస్తూ ఉరవకొండ పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు క్లాక్‌టవర్ కూడళిలో సోమ వారం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు విక్రయిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సహాయ కార్యదర్శి చందు తదితరులు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్‌మెంట్ 2,100 కోట్లు, వసతి దీవెన 1,480 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంటు డబ్బులను ప్రభుత్వం విడుదల చేయడం లేదని విద్యార్థులకు పరీక్షలు రాయడానికి కళాశాలలు అనుమతివ్వడంలేదని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఏడాది విద్యార్థులకు నాలుగు క్వార్టర్లలో డబ్బులు విడుదల అయ్యేవని అయితే ఒక క్వార్టర్‌కు సంబంధించి మొత్తం మాత్రమే విడుదల అయిందన్నారు. రాష్ట్రంలో 9.5 లక్షల మంది డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యను అభ్యసిస్తున్నారని వారికి ఒక క్వార్టర్ ఫీజు 708 కోట్లు విడుదల చేసి మిగిలిన మూడు క్వార్టర్ల ఫీజులు 2,100 కోట్లు విడుదల చేయడంలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే 6 నెలల్లో జీఓ నంబర్ 77ను రద్దు చేస్తామని నారా లోకేష్ ప్రకటించారని ఇప్పుడు దాని గూర్చి మాట్లాడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు లెనిన్, రాజేష్, నాయకులు సాగర్, రాజేష్, లాలుస్వామి, జగదీష్, సాదిక్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా నందు, కార్యదర్శిగా హరూన్ రషీద్

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



హరూన్ రషీద్‌కు కండువా కప్పుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ

బారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఉరవకొండ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణం లోని ఎస్.కె. ప్రభుత్వ జూనియర్ కళా శాలలో సోమవారం సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నందు, కార్యదర్శిగా హరూన్ రషీద్, ఉపాధ్యక్షులుగా రాజేష్, వెంకీ, సాగర్, అభి, సహాయ కార్యదర్శులుగా నవీన్, అశోక్, సురేష్‌లతోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సిద్దార్థతోపాటు అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరూన్ రషీద్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో ఐటీఐ కళాశాలకు నూతన భవనాల నిర్మాణం కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కందుల కొనగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -మార్కెట్ యార్డులో కందుల రాసులు పరిశీలించిన సీపీఎం



మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన కందులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరలేక పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు రాసులుగా పోసిన కందుల నిల్వలను సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది కంది పంట బాగా పండిందని అయితే పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికే కంది పంట కోతలు ప్రారంభమయ్యాయని వేల క్వింటాళ్ల కందులను నిల్వ చేసుకునే మార్గంలేక రైతులు మార్కెట్ యార్డు ఆవరణాలు, ఊరిబయట పొలాల్లో నిల్వ చేసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు రైతులు వ్యాపారులకు పంటను విక్రయిస్తూ దళారుల చేతిలో మోసపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి కందుల కొనగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శీనప్ప, జ్ఞానమూర్తి, మురళీ, వెంకటేశులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు, వినోద్, వీరాంజినేయులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని

### -రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు వామపక్షాల నిరసన



ఉరవకొండలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న సీపీఎం, సీపీఎం పార్టీ శ్రేణులు

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే మంత్రి పదవికు రాజీనామాచేసి జాతికు క్షమాపణ చెప్పాలని సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమ వారం పట్టణం లోని క్లాక్ టవర్ కూడలిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు వారు అమిత్‌షా డౌన్ డౌన్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ ప్రపంచం గర్వించే గొప్ప మేధావి, రాజ్యాంగ నిర్మాత గూర్చి బాధ్యతాయుతమైన హోం మంత్రిగా ఉన్న అమిత్‌షా అవమానపర్చేలా మాట్లాడటం దారుణమన్నారు. అయన్ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.జ్ఞానమూర్తి, జి.శీనప్ప, కె.సిద్దప్ప, మురళీ, వీరాంజినేయులు, వినోద్, వెంకటేష్, సీపీఐ వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ నాయకులు గెన్నే మల్లేసి, పురిడి తిప్పయ్య, మల్లికార్జున, మహిళా నాయకురాలు వన్నూరమ్మ, చక్రధర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరులో జరిగిన నిరసన దృశ్యం

**వజ్రకరూరులో....** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంవద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఎం పార్టీ ప్రజా సంఘాలతో కలిసి నిరసన తెలిపింది. హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి విరుపాక్షి, కారి మ్మక, ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, బెంజిమన్, మల్లికార్జున, మోలక బాలరామాంజినేయులు, సురేంద్ర, ప్రకాష్, ఎర్రిస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీపై విచారణ జరపండి

### -తహశీల్దార్‌కు విన్నవించిన ఎరుకల సేవా సంఘం

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎరుకుల సేవా సంఘం నాయకులు

ఎస్టీలు కాని వారికి కూడా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని సమగ్ర విచారణ జరిపి వాటిని రద్దు చేయాలని ఎరుకుల సేవా సంఘం కోరింది. సోమవారం సంఘం నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్‌కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు సాకే వసంత్, ఉపాధ్యక్షుడు గంగన్న, కార్యదర్శి వై.నరసింహులు, పట్టణ అధ్యక్షుడు వీరేంద్ర, ప్రధాన కార్యదర్శి వై.హనుమంతు, కార్యదర్శి సోమశేఖర్, ఉపాధ్యక్షుడు మైసూర్ గంగన్న మాట్లాడుతూ ఎరుకుల కుల ధ్రువీకరణ పత్రాలను ఇతర వర్గాలకు చెందిన చాలా మందికి మంజూరు చేశారన్నారు. ఈ విషయాన్ని అధికారులకు సాక్షాధారాలతో నిరూపించడం జరిగిందన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించడంతోపాటు ఇకపై ఎవరికైనా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ సమయంలో ఎరుకుల కుల సంఘం దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు.

## యువకుడు ఆత్మహత్య

గుత్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని శ్రీపురం గ్రామంలో ఆదివారం రాజేష్ (22) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యక్తిగత కారణాల వల్ల అతను ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విల్ట్ తెగులు సోకిన పప్పుశెనగ పంట పరిశీలన

### -రైతులకు సూచనలు చేసిన ఏవో జి.శుభకర్

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



విల్ట్ తెగులు సోకిన పప్పుశెనగ పంటను పరిశీలించి రైతులకు సూచనలిస్తున్న ఏవో జి.శుభకర్

మండల పరిధిలోని రేణుమాకులపల్లి, నింబగల్లు రైతు సేవా కేంద్రాల పరిధిలోని విల్ట్ తెలుగు సోకిన కంది పంటను సోమ వారం మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ పరిశీలించారు. "పప్పుశెనగ పంటలో విస్తరిస్తున్న విల్ట్ తెలుగు..!" అన్న శీర్షికన 'వార్త'లో ఈనెల 26వ తేదీన ప్రత్యేక కథనం వెలువడటంతో వ్యవసాయశాఖ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి విల్ట్ తెగులు (ఎండు తెలుగు) నుండి పంటను రక్షించుకోవడానికి కాంటాక్ట్ ప్లస్ (హెక్సాకొనజోల్) రెండు ఎంఎల్ ఒక లీటరు నీటితో కలిపి, రెండు ఎంఎల్ కవచ్ (క్లోంతనిల్)ను ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని సూచించారు. పంట పెట్టే సమయంలో ట్రైకోడెర్మా విరిడి అనే మందుతో విత్తన శుద్ధి చేసుకుంటే ఎండు తెగులును పూర్తిగా అరికట్టవచ్చన్నారు. పప్పుశెనగకు ఇంకా ఎవరైనా బీమా ప్రీమియం చెల్లించకుండా ఉంటే ఈనెల 31లోగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది అక్షిత, హేమ పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

### -వివిధ అంశాలను వివరించిన సీఐ బి.మహానంది, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా



పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న సీఐ బి.మహానంది, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా అన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలోగల ఆర్డీటీ పాఠశాలలో సోమవారం సాయంత్రం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల చట్టం 1964 జూలై 2న అమలులోకి వచ్చిందన్నారు. జాతి, రంగు, మతం, లింగం ఆధారంగా వివక్షను నిషేధించడానికి ఈ చట్టం పనిచేస్తుందన్నారు. పిల్లలను పనికి పంపకుండా బడికి పంపి వారిని చదివించాలని సూచించారు.

## ఎస్సీ కుల దృవీకరణ సర్టిఫికేట్లు జారీ చేయొద్దు

### -తహశీల్దార్‌కు విన్నవించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

రాష్ట్రంలోని బీసీ కులస్థులైన మాదాసి కురువ, మాదారి కురువలకు ఎస్సీ కుల దృవీకరణ సర్టిఫికేట్లు జారీ చేయొద్దని ఎంఆర్‌పీఎస్ డిమాండ్ చేసింది. సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్‌కు నాయకులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఓబన్న తదితరులు మాట్లాడుతూ సమాజంలో అగ్రతాంబూలం పొందుతున్న కురుబలను బ్రాహ్మణులతో సమానంగా వివిధ పూజా కార్యక్రమాలకు ఆహ్వానించి వారితో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటార న్నారు. అగ్రతాంబూలం అందుకునే కురువలను ఎస్సీలుగా ఎలా సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమ రాజకీయ ప్రాబల్యంతో మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ కుల దృవీకరణ సర్టిఫికేట్ల జారీ అధికారాన్ని ఆర్డీఓల స్థాయి నుంచి తహశీల్దార్ స్థాయికు తగ్గిస్తూ జీఓ విడుదల చేయించారన్నారు. అయితే తమకు కూడా ఎస్సీ కుల దృవీకరణ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం జీఓ ఇచ్చిందని ప్రచార ం చేసుకొంటూ గ్రామాల్లోని కురువలు ఎస్సీ కులదృవీకరణ సర్టిఫికేట్ల కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చి సచివాలయాల ఆధ్వర్యంలో జరిగిన కుల గణనలో అప్పటి వాలంటీర్ల ద్వారా ఎస్సీలుగా నమోదు చేయించుకున్నారన్నారు. ప్రభుత్వ పెద్దలు, జిల్లా కలెక్టర్ వెంటనే ఈ విషయాలను పరిగణిలోకి తీసుకొని ఎస్సీ సర్టిఫికేట్ల జారీను నిలిపివేయాలని లేకుంటే ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెన్న, మల్లికార్జున, చెన్నకేశవులు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో మాదిగలను, మాలలుగా గుర్తిస్తున్నారు పర్యవేక్షించండి

### -మాలల, మాదిగల గుర్తింపులో సూక్ష్మంగా పరిశీలించి నిర్ణయించండి

### -తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

గోరంట్ల, డిసెంబర్ 30 పభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మండలవ్యాప్తంగా వున్న మాదిగలు, మాలల గుర్తింపులో అధికారులు సూక్ష్మంగా పరిశీలించి నిర్ణయించాలని సోమవారం మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ మారుతిప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ విషయం ప్రభుత్వం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో మిశ్రా ఆధ్వర్యంలో కమిటీ వేసిన సంగతి గుర్తు చేస్తూ అదే క్రమంలో ప్రతి గ్రామంలో మాల, మాదిగల కులాలను వాటి యొక్క బలాలను శోధిస్తూ ఉండడం జరిగింది. గోరంట్ల మండలంలోని మా అవగాహన మేరకు ఏ గ్రామంలోనూ మాలలు లేని గ్రామాల్లో కొంత మంది మాలల పేర్లు కనిపిస్తున్నాయని కొన్ని గ్రామాల్లో మాదిగలే మాలలుగా చూపిస్తూ పేర్లు కనబడుతున్నాయని ఈ విషయమై సూక్ష్మంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ ఇది చాలా సూక్ష్మమైన పరిశీలన చేసి నివేదిక ఇస్తామనేటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ పెద్దిరెడ్డి రమేష్‌బాబు, సీనియర్ నాయకులు సైకిల్ నరసింహులు, వానవోలు నారాయణ, మండలపల్లి గంగన్న, పులేరు నాగరాజు, జక్కసముద్రం కేశవమాదిగ, సమైక్య మండల ప్రధాన కార్యదర్శి పూజారి ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మేనేజర్‌గా ఎం.రాధ బాధ్యతలు స్వీకరణ

గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరించిన రాధ

గుంతకల్లు మున్సిపల్ మేనేజర్‌గా ఎం.రాధ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా రాయచోటి మున్సిపాలిటీలో క్యాటగిరి-2 మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈమె పదోన్నతిపై కేటగిరి-1 మేనేజర్‌గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ మేనేజర్‌గా పనిచేసిన రంగనాథ్ పదవీవిరమణ పొందిన విషయం తెలిసిందే.

## గుత్తిలో సిపిఎం ధర్నా

గుత్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని జెడ్‌వీరారెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వి.నిర్మల మాట్లాడుతూ జెడ్ వీరారెడ్డికాలనీలో రోడ్డు, నీళ్ల ట్యాంకులు, వీధిలైట్లు, విద్యుత్‌స్తంభాలు, తదితర మౌళిక సదుపాయాలపైన కమీషనర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామకృష్ణ, రమేష్, కవిత, వెంకటలక్ష్మి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన మండల కన్వీనర్ ఎన్నిక.

బ్రహ్మ సముద్రం.డిసెంబర్ 30. ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య

మండల పరిధిలోని నంజాపురం గ్రామమునందు.గోపాలరెడ్డివ్యవసాయ తోటలో మాజీ యంపి నియోజక వర్గం సమన్వయ కర్త డాక్టర్ తలారి రంగయ్య. వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు ఉమామహేశ్వర నాయుడు ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి పలువురుమండల వైసిపి నాయకులు కార్య కర్తలు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈసందర్బంగా మండల కన్వీనర్ ను మార్పు జరగవలసి ఉండగా పోటీచేసే ఆశావహులు ఎక్కువగా ఉన్నందున కన్వీనర్ ఎన్నిక వాయిదా పడింది.

## జనవరి 10లోపు 200 గ్రామాలకు తుంగభద్ర నీరు - సీఈఓ ప్రభు

పావగడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త



అధికారుల సమావేశంలో పాల్గొనన సిఈఓ ప్రభు

జనవరి 20న రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య పావగడ నియోజక వర్గంలో వివిధ అభివృద్ది పనులను ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా తాలూకాలోని జెజెయమ్ పథకం ద్వారా 200 గ్రామాలకు తుంగభద్ర నీటిని సరఫరా చేసేందుకు పనులు పూర్తి చేయాలని, అధికారులకు తుంకూర్ జిల్లా పంచాయితీ సిఈఓ ప్రభు సూచించారు. సోమవారం స్థానిక టిపిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో పాల్గొని తాలూకాలోని జెజేయం యోజన పనులు, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ ఇంకా తదితర వాటిపై అధికారులతో చర్చించారు. జెజెయం పనులను నాణ్యతగా చేయాలని, నిర్దేశించిన సమయంలోపే పనులను పూర్తి చేయాలన్నారు. పనులలో నాణ్యత లేకుంటే బిల్లులను నిలిపివేస్తామన్నారు. కొన్ని చోట్ల ఇంత వరకు పనులు చేయకపోవడంతో అధికారులను తీవ్రంగా మందలించారు. సరిగా పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. పనులలో నాణ్యత లేకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇళ్ల స్థలాలను గ్రామసభల ద్వారా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా తాలూకు పంచాయితీ ఈఓ జానకిరామ్, వివిధ శాకల అధికారులు, గ్రామ పంచాయితీ అభివృద్ది అధికారులు పాల్గొన్నారు.

## ఆహారశాఖ అధికారుల అండతోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా

### - జిల్లా జేడీఎస్ పార్టీ అధ్యక్షులు మీనల్లి తాయన్న ఆరోపణ

బళ్లారి, డిసెంబర్30, ప్రభాతవార్త;

జిల్లాలో రేషన్‌బియ్యం అక్రమంగా తరలించేముఠాలు పెట్రేగి పోయాయని, ఆహారశాఖ అధికారుల అండతోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నదని జిల్లాలోని కురుగోడుతాలూకా మదిరె క్రాస్ వద్ద అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం బోల్తా కొట్టి ఇద్దరి మృతి చెందడం తాజా ఉదాహరణ అని జిల్లా జేడీఎస్ పార్టీ అధ్యక్షులు మీనల్లి తాయన్న ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో సోమవారంనాడు ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడుతూ రేషన్ బియ్యం దొంగల కారణంగా అద్దెకు వాహనం నడిపిన బాదనహట్టికి చెందిన రంగప్ప, కల్లుకంభ పరమేష్ అనే అమాయకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారని, వారి కుటుంబాలకు రూ.50లక్షలుచొప్పున పరిహారం అందజేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో యథేచ్ఛగా చౌకడిపోల రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నది, గతంలో కుంటుమంజ అనే వ్యక్తి హత్యకు గురికాగా, కొన్ని నెలలక్రితం శరబయ్య అనేవ్యక్తిపైకూడా హత్యాయత్నం జరిగింది. కురుగోడు ఎర్రిస్వామి, ఉమేష్ అనేవ్యక్తులు అక్రమ రేషన్‌బియ్యం వ్యాపారం చేస్తున్నారని, వీరిపై ఇప్పటివరకు కేసులు నమోదు కాలేదని ఆరోపించారు. రేషన్ బియ్యం అక్రమ దందా చేస్తున్న పలువురు వ్యక్తులపై సుమారు 10 నుంచి 15 కేసులు నమోదైనా ఇలా జైలుకెళ్లి బెయిల్ పొంది బయటకు వచ్చి తిరిగి అదే వ్యాపారం కొనసాగిస్తున్నారని, వీరిపై రౌడీషీట్‌కు పోలీసులు చేర్చడం లేదు ఎందుకనిప్రశ్నించారు. పేదలకు పంచాల్సిన రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలించి అధికధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని, వారిని జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం అక్రమ సరఫరాపై నిఘా వేసి దాడులు నిర్వహించాల్సిన ఆహారశాఖ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని చెప్పారు. కురుగోడులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున అండదండలతోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నదని, ఈ కేసును లోకాయుక్తచే తనిఖీ జరపాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డుదారుల నుంచి రూ.14 చొప్పున కొనుగోలు చేస్తున్నారని, రేషన్ బియ్యాన్ని అమ్ముకునే వారి రేషన్‌కార్డులు రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఆయన బళ్లారి జిల్లాలో వరి పంట అధికంగా పండుతుండడంతో రేషన్ బియ్యం కాస్త అక్రమార్కులపాలిట వరంగా మారిందని, బియ్యంకు బదులు రాగులు, జొన్నలు, కందిపప్పు, వంటనూనె ఇవ్వాలని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ సరఫరా విషయంలో కొంతమంది డీలర్లు కూడా తప్పు చేసిన అటువంటి 60 చౌకదుకాణాల లైసెన్సును రద్దు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంలో లక్ష్మికాంతరెడ్డి, మదిరె విజయ్‌కుమార్, వన్నూరుస్వామి, రామాంజనేయులు, జావిద్, హొన్నూరువలి, నాగరాజ్, చాగనూరు నాగరాజ్, జమీలా, శబానా తదితర పదాధికారులు పాల్గొన్నారు.

